ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :193 శుక్రవారం మే 8 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# చదువుపై తగ్గుతున్న ఆసక్తి

- విద్యార్థుల భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళన
- మొబైల్ వ్యసనం, సామాజిక మాధ్యమాల ప్రభావం తీవ్రం
- మార్కుల ఒత్తిడితో మానసికంగా కుంగిపోతున్న విద్యార్థులు
- పుస్తకాలకంటే తెరలకే ఎక్కువ సమయం కేటాయిస్తున్న కొత్త తరం



మే 08 (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి తగ్గుతున్న పరిస్థితి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు పాఠశాల ముగిసిన తర్వాత కూడా పుస్తకాలతో సమయం గడిపే విద్యార్థులు ఇప్పుడు మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ఆటల ప్రపంచంలో ఎక్కువగా మునిగిపోతున్నారు. సాంకేతిక అభివృద్ధి విద్యకు ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ అదే సాంకేతికత విద్యార్థుల దృష్టిని చదువుల నుంచి దూరం చేస్తోందని నిపుణులు చెబుతున్నారు. గంటల తరబడి చిన్న వీడియోలు చూడడం, ఆటలు ఆడడం, రాత్రివేళల వరకు మొబైల్ వినియోగించడం వల్ల ఏకాగ్రత తగ్గిపోతోందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. దీని ప్రభావం చదువు సామర్థ్యంపై మాత్రమే కాదు, మానసిక ఆరోగ్యంపైనా పడుతోందని హెచ్చరిస్తున్నారు.మరోవైపు మార్కుల ఆధారిత విద్యా వ్యవస్థ కూడా విద్యార్థుల్లో చదువుపై ఒత్తిడిని పెంచుతోంది. జ్ఞానం కోసం చదవాల్సిన విద్య ఇప్పుడు మార్కుల పోటీగా మారిపోతోందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలనే ఒత్తిడి కారణంగా చాలామంది విద్యార్థులు మానసిక ఆందోళన, భయం, నిరుత్సాహానికి గురవుతున్నారు. ఇతరులతో పోల్చడం, తల్లిదండ్రుల అంచనాలు, పోటీ పరీక్షల ఒత్తిడి విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. చదువు ఆనందంగా కాక భారంగా మారిపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు పుస్తకాల పట్ల ఆసక్తి కోల్పోతున్నారని పేర్కొంటున్నారు.కరోనా తర్వాత ఆన్‌లైన్ విద్య విస్తరించడం విద్యార్థుల అలవాట్లలో పెద్ద మార్పులు తీసుకొచ్చింది. మొబైల్, కంప్యూటర్ వినియోగం అవసరానికి మించి పెరగడంతో పుస్తక పఠనం తగ్గిపోయింది. ఒకప్పుడు గ్రంథాలయాల్లో సమయం గడిపే విద్యార్థులు ఇప్పుడు మొత్తం సమాచారాన్ని తెరల ద్వారానే పొందేందుకు అలవాటు పడిపోయారు. దీని ప్రభావం భాషా పరిజ్ఞానం, ఆలోచనా శక్తి, విశ్లేషణ సామర్థ్యంపై పడుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఎక్కువసేపు చదవలేకపోవడం, పాఠాలు గుర్తుంచుకోలేకపోవడం, దృష్టి కేంద్రీకరించలేకపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరగాలంటే కుటుంబాలు, పాఠశాలలు, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలపై అధిక ఒత్తిడి కాకుండా ప్రోత్సాహం ఇవ్వాలని, చదువును ఆనందదాయకంగా మార్చాలని చెబుతున్నారు. పాఠశాలల్లో సృజనాత్మక బోధన, ప్రయోగాత్మక విద్య, చర్చా విధానాలు పెంచితే విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. అలాగే మొబైల్ వినియోగంపై నియంత్రణ, పుస్తక పఠనం అలవాటు, ఆటలు, వ్యాయామం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం వంటి అంశాలు విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవం



- గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయానికి ప్రత్యేక పూజలు
- కార్యక్రమంలో పాల్గొన్న హరీష్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్
- దైవ కార్యం నిర్వహించిన గ్రామస్థులకు అభినందనలు

కోదాడ, మే-07 (మనప్రజాప్రతినిధి): కోదాడ నియోజకవర్గం మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివాలయ నిర్మాణం అత్యంత పుణ్యకార్యమని పేర్కొన్నారు. శివాలయ నిర్మాణం వల్ల సకల పాపాలు నశించి, అశ్వమేధ యాగం చేసినంత పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని వివరించారు. గ్రామస్థులు సమిష్టిగా ముందుకు వచ్చి దేవాలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని నాయకులు అన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ఆలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.దైవ కార్యాన్ని విజయవంతంగా పూర్తి చేసిన తిమ్మారెడ్డిగూడెం గ్రామస్థులకు నాయకులు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ప్రజలు చురుకుగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు

## మమత సమావేశానికి 10 మంది ఎమ్మెల్యేల గైర్హాజరు



- ఓటమి తర్వాత టీఎంసీలో కొత్త చర్చ
- బీజేపీలో చేరతారనే ఊహాగానాలు
- పార్టీలో చీలిక లేదంటున్న నేతలు

కొలకతా, 07 మే (మనప్రజాప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ లో తాజాగా కొత్త చర్చ మొదలైంది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నిర్వహించిన కీలక సమావేశానికి పది మంది ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ పరిస్థితి, భవిష్యత్ వ్యూహాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన అంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ నుంచి మొత్తం 80 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించారు. అయితే మమతా బెనర్జీ నిర్వహించిన సమావేశానికి కేవలం 70 మంది మాత్రమే హాజరయ్యారు. దీంతో మిగిలిన పది మంది ఎమ్మెల్యేల గైర్హాజరు పార్టీలో అంతర్గత అసంతృప్తికి సంకేతమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ శ్రేణుల్లో ఇప్పటికే నిరుత్సాహం నెలకొన్న సమయంలో ఈ పరిణామం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలు, కేడర్‌ను మళ్లీ చైతన్యపరచడం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఎన్నికల ఫలితాల తర్వాత కార్యకర్తల్లో నెలకొన్న నిరాశను తొలగించి పార్టీని బలోపేతం చేయడంపై మమతా బెనర్జీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యేలపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు బీజేపీ వైపు వెళ్లే అవకాశాలు ఉన్నాయా అనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. గతంలో పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్న నేపథ్యంలో తాజా పరిణామం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఊహాగానాలపై టీఎంసీ నాయకత్వం స్పందించింది. సమావేశానికి హాజరుకాలేని ఎమ్మెల్యేలు ముందుగానే సమాచారం ఇచ్చారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత కారణాలు, ఇతర కార్యక్రమాల వల్లే వారు రాలేకపోయారని స్పష్టం చేశాయి. పార్టీలో ఎలాంటి చీలిక లేదని కూడా టీఎంసీ నేతలు పేర్కొన్నారు. అయినప్పటికీ తాజా పరిణామాలు పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ఎన్నికల ఓటమి తర్వాత టీఎంసీ శక్తిని నిలబెట్టుకోవడంలో మమతా బెనర్జీ ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తారన్న దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. రానున్న రోజుల్లో పార్టీ అంతర్గత పరిస్థితులు ఎలా మారతాయన్నది రాజకీయంగా కీలకంగా మారనుంది

## తమిళనాడులో రాజకీయ ఉత్కంఠ... విజయ్‌కు గవర్నర్ కీలక ప్రశ్నలు



- మెజార్టీపై గవర్నర్ సందేహాలు
- బలపరీక్షకు సిద్ధమన్న టీవీకే అధినేత
- ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ

చెన్నై, 07 మే (మనప్రజాప్రతినిధి): తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. టీవీకే అధినేత విజయ్ మరోసారి లోక్ భవన్ కు వెళ్లి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ను కలిశారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా గవర్నర్‌కు తెలిపినట్లు రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. ఈ భేటీలో గవర్నర్ విజయ్‌ను పలు కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మెజార్టీ మార్క్ 118 కాగా 113 మంది ఎమ్మెల్యేలతో స్థిరమైన ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారని ప్రశ్నించినట్లు సమాచారం. అదనపు మద్దతు కోసం ఇతర పార్టీలతో చర్చలు జరిగాయా అని కూడా అడిగినట్లు రాజకీయ వర్గాలు వెల్లడించాయి. అయితే బలపరీక్ష నిర్వహిస్తే తాను మెజార్టీ నిరూపించగలనని విజయ్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అనంతరం ప్రమాణస్వీకారానికి గవర్నర్ సానుకూల సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఎన్నికల ఫలితాల తర్వాత రెండు రోజుల వ్యవధిలోనే విజయ్, గవర్నర్ మధ్య ఇది రెండో భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఇతర పార్టీల వైఖరి కూడా ఆసక్తికరంగా మారింది. విడొలై చిరుతైగళ్ కచ్చి టీవీకేకు తొలి అవకాశం ఇవ్వాలని గవర్నర్‌ను కోరినట్లు సమాచారం. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తి మద్దతుపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు డీఎంకే కూడా సంప్రదాయం ప్రకారం ముందుగా టీవీకేకు అవకాశం ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రెండు ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినప్పటికీ అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయన్న దానిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రికి కేటాయించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ తిరస్కరించడం కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రమాణస్వీకారానికి ముందే ఆ సౌకర్యం అవసరం లేదని విజయ్ చెప్పినట్లు టీవీకే వర్గాలు తెలిపాయి. అయితే కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారన్న వార్తలను పోలీసులు ఖండించారు. ప్రోటోకాల్ ప్రకారం ఇచ్చిన వాహనాలను విజయ్ స్వయంగా వద్దన్నారని అధికారులు వెల్లడించారు.

## కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 07 మే :కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బండి సంజయ్ అనుచరులు చేసిన దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధుల క్యాంపు కార్యాలయాలపైనే బీజేపీ గూండాలు దాడులకు తెగ బడటం రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని చెప్పడానికి నిదర్శనమన్నారు.రాజకీయాల్లో మాటకు మాటతో సమాధానం చెప్పాలి గానీ, దాడులు చేసి విధ్వంసానికి పాల్పడటం బీజేపీ అసలు స్వభావాన్ని బయటపెడు తోందని విమర్శించారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతిని ధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే ఇలాంటి అరాచకాలు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడి ఒక వ్యక్తి పై దాడి మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యంపై దాడి అని సిద్ధం వేణు పేర్కొన్నారు.ఇంకా బాధాకరం ఏమిటంటే మొత్తం ఘటనలో పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తూ దాడి చేసేవారికే సహకరిస్తున్నట్టుగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమన్నారు.బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి ఈ దాడికి పాల్పడిన వారి ని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అవసరమైతే ప్రజలే వీధు ల్లోకి వచ్చి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం సదాశివపేట వాగు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకున్న బచ్చన్నపేట ఎస్సై.శ్రీకాంత్ మరియు పోలీస్ సిబ్బంది. గురువారం రోజున ఉదయం సుమారు పదకొండు గంటల సమయంలో సదాశివపేట వాగు వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్-కమ్-యజమాని గజ్జెల్లి శేఖర్,తండ్రి వెంకటయ్య, నివాసం బచ్చన్నపేట పై కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం ఫోర్ఫీచర్ చర్యల నిమిత్తం తహసీల్దార్ ముందు హాజరు పరచడం జరిగింది.ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను అడ్డుకుంది కాంగ్రెస్



మన ప్రజాప్రతినిధిదినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ పిలుపునిచ్చారు.బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోడ పత్రికల (వాల్ రైటింగ్) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సౌడ రమేష్ స్వయంగా గోడపై రాతలు రాసి ప్రచారాన్ని ప్రారంభించారు.మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే,కాంగ్రెస్ పార్టీ తన కుటిల బుద్ధితో అడ్డుకుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ మండి పడ్డారు.అనంతరం మాట్లాడుతూ.. దేశ ప్రధాని మోడీ గారు రాష్ట్రానికి వస్తున్న తరుణంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు.బచ్చన్నపేట మండలం నుండి భారీ సంఖ్యలో జన సమీకరణ చేసి,సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి,జిల్లా నాయకులు బొజ్జపల్లి సుభాష్,జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, వార్డ్ మెంబర్ ఏలా రాజశేఖర్,నాయకులు రవీంద్ర చారి,వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులోని దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన

### ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మార్కెట్ యార్డులో వ్యాపారుల సౌకర్యార్థం ( 20) షాపుల ఆధునిక దుకాణ సముదాయాన్ని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఈ కొత్త దుకాణ సముదాయం ద్వారా స్థానిక వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు మరింత మంచి వేదిక లభించనుంది.రైతులు తమ ఉత్పత్తులను సులభంగా,మంచి ధరలకు అమ్ముకోవడానికి, వ్యాపారులు సౌకర్యవంతమైన వాణిజ్యం చేసుకోవడానికి ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే చేర్యాల మార్కెట్లోకి పెద్ద ఎత్తున వరి ధాన్యం,మొక్కజొన్నలు, వస్తున్నాయని కొనుగోలుకు ఎలాంటి అంతరాయం జరగట్లేదని అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని అలాగే రైతులకు మార్కెట్లో తగిన వసతులు కల్పించామని బయట ప్రతిపక్షాలు చేసే పుకార్లు నమ్మవద్దని తెలిపారు. ధాన్యం అధికంగా మార్కెట్ లోకి వస్తున్నది కాబట్టి కొద్దిపాటి ఆలస్యం జరుగుతుందని అంతేగాని రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగట్లేదని రైతులు స్వచ్ఛందంగా వచ్చి మార్కెట్ లో తమ ధాన్యం విక్రయించుకోవచ్చని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి,బోర్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్మ ఆగం రెడ్డి,దాసరి కళావతి,మంజ మల్లేశం,దాసరి శ్రీకాంత్ కౌన్సిలర్లు పోతుగంటి ప్రసాద్,దుర్గయ్య,ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**-60 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి**

**-సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు డిమాండ్**



నేరేడుచర్ల //(మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నదనే వంకతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చడం లేదని ముఖ్యంగా వికలాంగులకు వితంతువులకు ఇస్తున్న పెన్షన్లు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అయిందని కానీ ఆ హామీని అటకెక్కించారని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు జరపాలని ఇంకా అనేకమంది రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకుని ఉన్నారని దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు రేషన్ కార్డులు కేటాయించాలని 57 సంవత్సరాలు నిండిన అనేక మందిని పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారని గత ప్రభుత్వ కూడా ఇలాగే వ్యవహరించిందని ముఖ్యంగా యువత కోసం రాజీవ్ యువ వికాసం పేరుతో ఇంటర్వ్యూలు నిర్వహించి ఇప్పుడు ఆ ఊసే లేకుండా చేస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్లు కూడా మునిసిపాలిటీలో కేటాయించకుండా జాప్యం చేస్తున్నారని తక్షణమే ఒక్కొక్క మున్సిపాలిటీకి కనీసం వేయి ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం చేయాలని ముఖ్యంగా యూరియా యాప్ తొలగించి రైతుల ఇబ్బందులను తగ్గించాలని ఆత్మీయ భరోసా కు నిధులు కేటాయించి భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఉన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా,కొమరవెల్లి మాజీ కొమరవెల్లి ఆలయ ధర్మకర్త ముత్యం నర్సింహులు గౌడ్ తండ్రి ముత్యం బాలమల్లు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసి,జనగామ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతుడి కుటుంబం పట్ల సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ,అంకుగారి శ్రీధర్ రెడ్డి,ముస్త్యాల బాలనర్సయ్య,ఏర్పుల మహేష్,గొల్లపల్లి ఆంజనేయులు,అన్నెబోయిన రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు సిలివేరు కనకమల్లు,మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, బురోగోని తిరుపతి,వార్డు సభ్యులు ముత్యం నాగరాజు,గజ్జె వెంకటేష్, జోగు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల వ్యవసాయ మార్కెట్‌లో నిర్మించిన ఇరవై షాపుల దుకా ణాల సముదాయాన్ని గురువారం జనగామ ఎమ్మె ల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ,మూడు సంవత్సరాల క్రితమే ఈ షాపుల నిర్మాణం ప్రారంభమైనప్పటికీ, వివిధ కారణాల వల్ల ఆలస్యం జరి గిందన్నారు.అనేక అవరోధాలను దాటి ఇప్పుడు పూర్త వడం సంతోషకరమని చెప్పారు.ఈ దుకాణాలను పూర్తిగా పారదర్శకంగా అర్హులైన వారికే కేటాయించాలని అధికారులను కోరారు. రాజకీయాలకు అతీతంగా,ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా,నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వడ్లకు సంబంధించి రైతుల నుంచి పలు ఫిర్యాదులు వస్తున్నాయి.బస్తాలు అందడం లేదని,వడ్లు కొనుగోలు జరగడం లేదని రైతులు చెబుతున్నారు.ఈ అంశంపై వెంటనే అధికారులను అడగగా, రేపు ఉదయాన్నే బస్తాలు అంది స్తామని వారు హామీ ఇచ్చారని చెప్పారు.కచ్చితంగా బస్తాలు ఇస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.మొక్కజొన్నకు సంబంధించిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్య చేర్యాల ప్రాంతంలో కూడా ఉంది.నర్మెట, తరిగొప్పుల ప్రాంతాల్లో విపరీతంగా పంట వచ్చింది. అయినప్పటికీ అక్కడ మార్క్‌ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు కాలేదని పేర్కొన్నారు.మార్క్‌ఫెడ్ ఇక్కడ ఏర్పాటు చేస్తే రైతులు ఒక్కొక్కరు ఎనమిది వేల వరకు ఖర్చు పెట్టుకుని దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు.గత నెల పదవ తేదీన ఒక రైతు వచ్చి సమస్య చెప్పా డని,మరికొందరు రైతులు ఇరవై రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రధాన సమస్యలుగా భారదన్ (బస్తాలు) అందకపో వడం, దించేందుకు కూలీల కొరతను పేర్కొన్నారు.ఈ విషయమై తాను కలెక్టర్‌తో పాటు మార్క్‌ఫెడ్ ఎండీతో మాట్లాడినట్లు చెప్పారు. ఈ రోజు నాలుగు లారీలు ఎత్తుతామని వారు హామీ ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం దాదాపు పదిహేను లారీలు సిద్ధంగా ఉన్నాయి.ఈ సమస్య త్వరలోనే తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వారం రోజులుగా వడ్లకు భారదన్ లేదన్న రైతులకు రేపు ఉదయాన్నే బస్తాలు అందేలా చూస్తామని,అవస రమైతే తానే అక్కడే ఉండి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులోని దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మార్కెట్ యార్డులో వ్యాపారుల సౌకర్యార్థం ( 20) షాపుల ఆధునిక దుకాణ సముదాయాన్ని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కొత్త దుకాణ సముదాయం ద్వారా స్థానిక వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు మరింత మంచి వేదిక లభించనుంది.రైతులు తమ ఉత్పత్తులను సులభంగా,మంచి ధరలకు అమ్ముకోవడానికి, వ్యాపారులు సౌకర్యవంతమైన వాణిజ్యం చేసుకోవడానికి ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.రైతులు మన అభివృద్ధికి మూలం.వారి సమస్యలు పరిష్కరించడం,వారి ఆదాయాన్ని పెంచడం మా ప్రధాన లక్ష్యం. చేర్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది" అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే దేశాభివృద్ధి సాధ్యం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దులు,అధ్యక్షతన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల పదవ తేదీన హైదరాబాదులో పేరెడ్ గ్రౌండ్లో జరిగే నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని చేర్యాల పట్టణ కేంద్రం నుండి అన్ని వార్డుల నుండి భారీ జన సమీకరణ చేసి హైదరాబాదుకు తరలించాలని కోరడం జరిగిందన్నారు.భారత దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టిన ఘనత నరేంద్ర మోడీ దని.ఈ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోతున్న ఘనత నరేంద్ర మోడీ ది.మొన్న జరిగిన పశ్చిమబెంగాల్ అస్సాం,పాండిచ్చేరిలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిందని, నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రతి పౌరుడు ఆలోచన చేస్తున్నారని,ఈ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని దానికి నిదర్శనం నరేంద్ర మోడీ,చేస్తున్న అభివృద్ధి పనులే ఈరోజు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ అన్ని రాష్ట్రాలు గెలుస్తూ వస్తుంది రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం కాబట్టి మనమందరం కూడా నరేంద్ర మోడీ,సభను విజయవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, బిజెపి జిల్లా కార్యదర్శి గుర్జ కుంట సర్పంచ్ కాసెట్టిపండు,ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి కాటం సురేందర్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉట్లపల్లి సురేష్,బిజెపి సీనియర్ నాయకులు ఎండి షాదుల్లా,పట్టణ నాయకులు బింగి శ్రీనివాస్,ఇప్పకాయల సత్యనారాయణ,బుధారి రవి,ఎండబట్ల కృష్ణ,వేములవాడ హరికృష్ణ,బూరగొని వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వసక్తి తో ఎదగాలి
## ప్రభుత్వ సలహాదరు షబ్బీర్ అలీ, శ్రీనివాస్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 07 :చేగుంట మండల పరిదిలోని వడియారం లోని ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎంపి రెస్టారెంట్ ను రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,వడియారం సర్పంచ్ సాయికుమార్, గురువారం కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వసక్తితో ఎదగడం ముఖ్యమని నలుగురికి ఉపాధి అవకాశం కల్పించి జీవించడంలో ఆనందం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, కాషాబోయిన శ్రీనివాస్, బల్ రెడ్డి, స్టాలిన్ నర్సిములు,పలువురు ఉపసర్పంచ్ రఫీ, చౌదరి శ్రీనివాస్,, వార్డు సభ్యులు మండల నాయకులు సంద్రుగు శ్రీకాంత్, రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలి..



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం. ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కష్టపడి పనిచేస్తూ ధాన్యం బస్తాలను కాంటా నిర్వహిస్తూ లారీల్లోకి లోడు చేస్తున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో కోపరేటివ్ సొసైటీ నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో హమాలీ కార్మికుల తో మాట్లాడుతూ వారి ఇబ్బందులు తెలుసుకోవడం జరిగింది.ఏళ్ల తరబడి హమాలీ కార్మికులు అత్యంత కష్టతరమైన పని చేస్తూ ప్రభుత్వానికి తోడ్పాటు నందించినప్పటికీ ప్రభుత్వం హమాలీ కార్మికుల్ని గుర్తించటం లేదని దేశ అభివృద్ధిలో వీరి పాత్ర గణనీయ మైనప్పటికీ వీరిని గుర్తించడం లేదని హమాలీ కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు అందించి ప్రతి హమాలీ కార్మికునికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,వీరి కుటుంబానికి ఉచిత వైద్య ఆరోగ్య సౌకర్యాలు,పిల్లల చదువులలో తోడ్పాటు కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో హమాలీ కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కడారి నరేష్,జక్కు కనకయ్య,చిగుళ్ల నరసయ్య,కడారి మల్లయ్య, భూమయ్య, ఆల్ద మల్లయ్య,మండే పల్లి కిషన్, తాటికొండ సంపత్,బైకన బీరయ్య, అయ్యాలం,కోమినేని రవి,తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ రోడ్డు ఎక్కిన కామ్రేడ్లు, రైతులు






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియో జకవర్గం:జనగామ నియో జకవర్గం. వడ్లు మొక్కజొన్నలను కొనుగోలు చేయడంలో రైతులను అధికారులు ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ ఎదుట జాతీయ రహదారిపై రైతులతో కలిసి గంటపాటు రాస్తారోకో నిర్వహిం చారు. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచి పోయాయి. చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్ అక్కడికి చేరుకొని తహసీల్దార్ దిలీప్ నాయక్ తో మాట్లాడి త్వరితగతిన కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుం టామని నచ్చ చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లు, మక్కలు అమ్మకానికి చేర్యాల మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి ఇరవై రోజుల నుంచి నెల వరకు రాత్రింబవళ్లు కష్టపడి ఆరబోసి ఎండబెట్టిన ధాన్యానికి గన్ని సంచులు,తాలు పట్టె మిషన్లు అందుబాటులో లేవని రైతులను గత నెల రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ తాలు మిషన్లను ఆశ్రయించి గంటకు వేయి రూపాయలు ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.గన్ని సంచులు అందుబాటులో లేకపోవడంతో బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మార్కెట్ లో జల్లి మిషన్లు,త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పరదలు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ చెబుతున్నప్పటికీ కింది స్థాయి అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా పని చేస్తున్నారని మండిపడ్డారు.వర్షాభావ పరిస్థితులను



దృష్టిలో పెట్టుకొని రైతులను ఇబ్బందులు పెట్టకుండా తక్షణమే కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య,మండల కార్యవర్గ సభ్యులు సుంకోజు రజిత, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సుదర్శన్, తిగుళ్ల కనకయ్య, బింగి పోషయ్య,కర్రె పరమేష్, రైతులు ఉన్నారు

## మర్పల్లి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట మండల రిపోర్టర్ మే 7(మన ప్రజాప్రతినిధి):కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన మర్పల్లి అలివేలు కిష్టారెడ్డిల కుమారుడు సాయి రెడ్డి వాణిల వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జెపి ఎల్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించారు. ఇట్టి వివాహ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.వివాహ కార్యక్రమానికి హాజరైన అతిథులతో పులిమామిడి రాజు ఆప్యాయంగా పలకరించారు. కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు, మిత్రులు పవన్, అభిలాష్, వినయ్, అరుణ్ సాయి మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా నుండే చాకలి ఐలమ్మ విగ్రహాల ప్రతిష్టాపన ఉద్యమానికి శ్రీకారం
## వీరనారి ఆశయ సాధనకు రజక సమాజం ఐక్యంగా ముందుకు రావాలి ముప్పు బిక్షపతి



సూర్యాపేట: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉద్యమానికి సూర్యాపేట నుంచి శ్రీకారం చుట్టినట్లు బీసీ రత్న అవార్డు గ్రహీత, ముప్పు బిక్షపతి తెలిపారు.గురువారం నిర్వహించిన రజక సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దొరల పెత్తందార్ల అన్యాయాలకు ఎదిరించి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని గ్రామ గ్రామానా చాటిచెప్పేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చాకలి ఐలమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు.ఈ ఉద్యమానికి సూర్యాపేట కేంద్రంగా శ్రీకారం చుట్టడం గర్వకారణమని పేర్కొంటూ, రజక సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం తీసుకొచ్చిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు.రజకులు ఇప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితుల్లోనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసిన ముప్పు బిక్షపతి, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో రజకులకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రజక మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల భద్రత, యువత ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో రజక సంక్షేమ సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన కార్యకర్తలు, పలువురు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామివారి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి



సదాశివపేట మండల రిపోర్టర్ మే 7//మన ప్రజాప్రతినిధి):సదాశివపేట మండలం వేంటాపురం గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత అద్భుత వేంకటేశ్వర స్వామివారి చతుర్ధ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులతో కలిసి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో తీర్మానం



సదాశివపేట మండల రిపోర్టర్ మే 7మన ప్రజాప్రతినిధి):సదాశివపేట పట్టణంలో 16వ వార్డు గొల్ల కేరి లో వేసవికాలంలో వార్డ్ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తతో మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో తీర్మానంమేరకు 16 వార్డ్ లో కౌన్సిలర్ శ్రీమతి శ్రీ కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ గారు రెండు బోరింగ్ లను వేయించడం జరిగింది. వార్డు కు సంబంధించిన ఏ సమస్య ఉన్న టీజీఐఐసీ చైర్మన్ గౌరవనీయులు శ్రీమతి శ్రీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జగ్గారెడ్డి సహకారంతో అలాగే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ సహకారంతో సమస్యను పరిష్కరించుకుందాం. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది

## ప్రజల్లో ఎలక్షన్లు హామీలు ఇచ్చిన హామీ ప్రకారం
## తూర్పు జయప్రకాష్ రెడ్డి నిర్మల జయ ప్రకాష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో మాట ఇవ్వడం జరిగింది



సదాశివపేట మండల రిపోర్టర్ మే 7(మన ప్రజాప్రతినిధి): పిస్ఎంల్ కాలనీకి వార్డ్ నెంబర్ 9 బస్సు సౌకర్యం లేదని మరి ఎలక్షన్ల ముందు ప్రజలు తెలపడం జరిగింది ప్రజల్లో ఎలక్షన్లు హామీలు ఇచ్చిన హామీ ప్రకారం తూర్పు జయప్రకాష్ రెడ్డి నిర్మల జయ ప్రకాష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో మాట ఇవ్వడం జరిగింది ఆ మాట నెరవేర్చే భాగంగా మరి జహీరాబాద్ డిపో మేనేజర్ కి ఉత్తరాలు జారీ చేయడం జరిగింది కావున ఈరోజు పిఎస్ఎంఎల్ కాలనీకి జహీరాబాద్ డిపో టి స్వామి గారు రావడం జరిగింది, వచ్చి బస్సు ఎక్కడ నిలిచే స్థలాన్ని పరిశీలించి రేపటి నుండి బస్సులు ఆపే విధంగా ఆర్డర్స్ జారీ చేస్తానని చెప్పడం జరిగింది ఈ విషయమై మేం సంతోషిస్తూ ధన్యవాదాలు తెలుపడం జరుగుతున్నది

